www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -32 శుక్రవారం 2 మే 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

# కులగణనకు తెలంగాణే రోల్ మోడల్..!

## కేంద్రానికి సహకరించేందుకు సిద్ధం: ముఖ్యమంత్రి రేవంత్

- ఆర్టీసీలో సమ్మె పోటు రాష్ట్రానికే నష్టం
- సమ్మె విషయంలో చర్చిద్దాం.. చేయగలిగింది చేస్తాం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేదు.. అందరూ సహకరించాలి
- 15 నెలలుగా ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాం
- పథకాలు, వాటి అమల్లో తెలంగాణ నం.1గా నిలిచింది
- కేంద్రానికి సహకరించేందుకు సిద్ధం: ముఖ్యమంత్రి రేవంత్

రాష్ట్రంలో పదేళ్లలో ఆర్థిక ఉగ్రవాదం, విధ్వంసం జరిగింది. దేశంలో, రాష్ట్రంలో పేదవాళ్లు మరింత పేదవాళ్లయ్యారు. కేసీఆర్ కుటుంబానికి మాత్రం టీవీలు, పేపర్లు, ఫామ్‌హౌస్‌లు, వ్యాపారాలు, వేల కోట్ల ఆస్తులు వచ్చాయి. తప్పులు చేసి.. మళ్లీ ఇప్పుడు వచ్చి అధికారం ఇవ్వాలని అడుగుతున్నారు. కొత్త ముసుగుతో కపటనాటక సూత్రధారి కేసీఆర్ మళ్లీ బయలుదేరాడు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
- మే డే వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



2లో.

# మీది రాంగ్ మోడల్

- తెలంగాణ, కర్నాటకలో జరిగిందినామమాత్రపు కులగణనే
- మండల్‌కమిషన్ సిఫార్సులను పక్కనపెట్టింది మీరు కాదా?
- సామాజికన్యాయం దిశగానే మా నిర్ణయం
- ఒత్తిడితో తీసుకున్నది కాదుబిసిల్లో మేం మైనారిటీలను చేర్చం
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్



హైదరాబాద్:మే 1 ప్రజావినికిడి: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణన రోల్ మోడల్ కాదని, రాంగ్ మోడల్ అని కేంద్ర మంత్రి గంగాపురం కి షన్ రెడ్డి అన్నారు. ఎడ్లబండి కింద వెళ్లే కుక్క తానే బరువు మోస్తున్నట్లుగా భావిస్తుంటుందని, ఇప్పు డు కాంగ్రెస్ పరిస్థితి కూడా అలాగే ఉందని కిషన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణలో వాగ్దానాలు త ప్ప వాస్తవాలు ఏమీ లేవని అన్నారు. బీసీలకు న్యా యం చేకూర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దశాబ్దాల పాటు దేశాన్ని పాలించి న కాంగ్రెస్ పార్టీ కులగణన ఊసే ఎత్తలేదని, ఇ ప్పుడు దానిపై రాజకీయ లబ్ధి పొందాలని చూడ టం విడ్డూరంగా ఉందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో సమగ్ర కులగణన జరగలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. బీసీలకు మే లు చేస్తుందన్న మండల్ కమిషన్ సిఫార్సులను సై తం కాంగ్రెస్ ప్రభుత్వం అప్పట్లో పక్కన పెట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీల ప్ర యోజనాలను విస్మరించి, ముస్లింలకు అధిక ప్రా ధాన్యత ఇస్తూ వస్తోందని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం కాంగ్రెస్‌లా ముస్లింలను బీసీల జాబితా లో చేర్చి,మిగతాది 2లో...



## ఏపీ పూర్తిస్థాయి డీజీపీగా హరీశ్‌కుమార్ గుప్తా!

ప్రస్తుతం ఇన్‌చార్జి డీజీపీగా కొనసాగుతున్న హరీశ్‌కుమార్ గుప్తా
డీజీ హెూదా ఉన్న అధికారుల పేర్లతో జాబితా పంపిన రాష్ట్ర ప్రభుత్వం
ఆ జాబితా నుంచి అంజనీకుమార్, హరీశ్‌కుమార్ గుప్తా, మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి పేర్ల ఎంపిక
హరీశ్‌కుమార్ గుప్తాను పూర్తిస్థాయి డీజీపీగా నియమించిన ప్రభుత్వం

2లో

# సృజనాత్మకత,సంస్కృతిని.. చాటిచెప్పుదాం..!

## వేవ్స్ సమ్మిట్ ప్రారంభించిన ప్రధాని మోదీ

- ముంబయి వేదికగా నాలుగు రోజుల సదస్సు
- జియో వరల్డ్ కన్వెన్షన్ ప్రతిష్టాత్మక కార్యక్రమం
- వందకు పైగా దేశాల నుంచి ప్రతినిధులు
- ఎద్ద ఎత్తున హాజరైన సినీరంగ ప్రముఖులు

ముంబయి,మే 1 ప్రజావినికిడి: వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్. వేవ్స్ ముంబయి వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో ఘనంగా ప్రారంభమైంది. ప్రపంచ మీడియా పవర్ హౌస్ గా భారత దేశాన్ని సమున్నతంగా నిలిపేందుకు భారత ప్రభుత్వం 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్తో ఈ వేవ్స్ సమ్మిట్ నిర్వహిస్తోంది..మిగతాది 2లో...





## ఇది నరేంద్రమోదీ ప్రభుత్వం.. ఎవరినీ వదిలిపెట్టదు

అమిత్ షా హెచ్చరిక
ఉగ్రవాదంపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కఠిన హెచ్చరిక
పిరికిపంద దాడులతో గెలిచామని భ్రమ పడవద్దని వ్యాఖ్య
ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వమని, ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టీకరణ

# పాలమూరు ప్రాజెక్టులన్నీ మార్చికల్లా పూర్తి



అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటాం
గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పనులుముందుకు సాగలేదు
నిపుణులసూచనల మేరకే ఎస్ఎల్‌బిసిలోసహాయక చర్యలు
మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి
క్షేత్రస్థాయిలోవివిధ ప్రాజెక్టుల పనుల పరిశీలన

2లో.

## కేటీఆర్ కు మరో అంతర్జాతీయ ఆహ్వానం



2లో.

ప్రతిష్టాత్మక ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌కు కేటీఆర్‌కు ఆహ్వానం
జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో సదస్సు
ముఖ్యవక్తగా పాల్గొనాలని నిర్వాహకుల విజ్ఞప్తి

## ఈనెల 12వ తేదీ నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్..

రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..



4లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

# మీది రాంగ్ మోడల్



బీసీల గణాంకాలను తప్పుగా చూపించే ప్రయత్నం చేయదని ఆయన స్పష్టం చేశారు. కేం ద్ర మాజీ మంత్రి సుస్మా స్వరాజ్ ఇచ్చిన లేఖకు క ట్టుబడి కులగణనపై తాము నిర్ణయం తీసుకున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంతే కాని కాం గ్రెస్ పార్టీకి, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలకు భయపడి తా ము ఈ నిర్ణయం తీసుకోలేదన్నారు. గతంలో జనగణన చేసేటప్పుడు కులగణన చేస్తామని హెూం మంత్రి అమిత్ షా చెప్పారని ఆయన గుర్తు చేశారు. దేశానికి, సమాజానికి మేలు చేసే నిర్ణయాలను తీసుకునే దమ్ము తమకు ఉందని చెప్పారు. అంతకానీ ఎవరికో భయపడి నిర్ణయాలు తీసుకునే స్టేజ్‌లో తాము లేమన్నారు. ఇది సానుకూలమైన మార్పుకు నాందిగా ఆయన అభివర్ణించారు. చరిత్ర పుటల్లో నిలిచిపోయే నిర్ణయాన్ని ప్రధాని మోదీ తీసున్నారని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై విపక్షాలు రాజకీయ నాటకాలకు తెర లేపాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ముస్లింలను బీసీల్లో చేర్చే కుట్ర చేసిందని ఆరోపించారు.

బీసీల పట్ల మొసలి కన్నీరు కార్చడం తప్ప కాంగ్రెస్ పార్టీ చేసిందేమి లేదన్నారు. బీసీ కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్‌లో భాగంగా 10 రిజర్వేషన్లు దక్కని వారికి కూడా రిజర్వేషన్లు కల్పించామని వివరించారు. 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు, ముస్లిం మహిళలకు త్రిబుల్ తలాక్ రద్దు వంటి ఎన్నో నిర్ణయాలు తీసుకు వచ్చామని గుర్తు చేశారు. కులగణనకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని, మొదటి జనగణనలో కులగణన చేశారన్నారు. బీసీల కంటే ముస్లింలే వెనకబడి ఉన్నారని, వారిని ఆదుకోవాలని మాట్లాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ మాజీ నేత రాజీవ్ గాంధీది అని గుర్తు చేశారు. బీసీలను పక్కన పెట్టి ముస్లింలకు రిజర్వేషన్లు కాంగ్రెస్ కల్పించిందన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కులగణనకు వ్యతిరేకం :స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ కులగణను వ్యతిరేకిస్తూనే ఉందని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. రాష్ట్రపతి బరిలో నిలిచిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని గుర్తు చేశారు. అలాగే దేశంలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఎస్సీ వర్గీకరణకు మోడీ ప్రభుత్వం పరిష్కారం చూపిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయం చరిత్రాత్మకమైనదని, ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ నాటకాలు ఆడుతోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కులగణనను వ్యతిరేకిస్తూనే ఉందని పలు ఉదాహరణలు చెప్పారు.అవసరం లేకున్నా ముస్లింలను బీసీల్లో చేర్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్ర కేబినెట్ లో చర్చించి కులగణనపై ఎన్డీయే ప్రభుత్వం ఈ కీలక నిర్ణయాన్ని తీసుకున్నామని, కానీ రాహుల్ గాంధీ మాత్రం కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం తన ఘనతగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. భారత దేశానికి ఉపయోగపడే ఎంతటి నిర్ణయాన్ని అయిన దేశం కోసం, దేశ ప్రజల కోసం మాత్రమే తీసుకుంటామని తేల్చి చెప్పారు. త్వరలో బీజేపీ ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే కులగణనలో ఎట్టి పరిస్థితుల్లో రాజ్యాంగానికి విరుద్ధంగా మత ప్రాతిపదికన ఏ వర్గాన్ని బీసీల్లో చేర్చబోమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జన, కులగణనపై ఆ పార్టీ నేతలకు ఏకాభిప్రాయం లేదని, ఆ పార్టీ తీసుకున్న నిర్ణయాలు ఎన్నికలు, తాత్కాలిక లాభం కోసమే తీసుకుంటుందని, దీనికి తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలే సాక్షం అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# కులగణనకు తెలంగాణే రోల్ మోడల్..!



హైదరాబాద్:మే 1 ప్రజావినికిడి:
రైజింగ్ తెలంగాణను ఎవరూ ఆపలేరని, ఎవరైనా ఆపాలనుకుంటే వారి కళ్లు, కాళ్లు కాలిపోతాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ అని, తెలంగాణ మోడల్‌నే కేంద్ర ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. త్వరలో రాబోయే గిగ్ వర్కర్స్ పాలసీ కూడా దేశానికి రోల్ మోడల్ అవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణన, గిగ్ వర్కర్స్ పాలసీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, శాంతి భద్రతలను కాపాడడంలో, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో, నిరుద్యోగసమస్యను పరిష్కరించడంలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. గురువారం కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన 'మే' డే వేడుకలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. శ్రమశక్తి, ఉత్తమ యాజమాన్య అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆర్టీసీలో మళ్లీ సమ్మె అని చర్చలు చేస్తున్నారని, రాజకీయ నేపథ్యంలో ఎవరైనా సమ్మెకు ప్రోత్సహిస్తే మొత్తం సంస్థే దెబ్బతినే పరిస్థితి ఉంటుందని, సమ్మె పోటు రాష్ట్రానికే నష్టమన్నారు. ఈ సందర్భంగా పంతాలకు, పట్టింపులకు వెళ్లకుండా చర్చిద్దామని, చేయగలిగింది చేస్తామని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతున్న ప్రభుత్వంలో సమ్మెల పేరుతో, ఇతర కారణాలతో.. తప్పు జరిగితే మళ్లీ పునరుద్ధరించడానికి అవకాశాలు లేవన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యం బాగోలేదని, అందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వానికి ప్రతి నెలా రూ.18,500 కోట్లు ఆదాయం వస్తుందని, వీటిలో రూ.6,500 కోట్లు అప్పులకు చెల్లిస్తున్నామని, రూ.6వేల కోట్లు జీతభత్యాలు, పింఛన్‌లకు ఇస్తున్నామని, ఇవి పోను మిగిలేది రూ.5,500 కోట్లేనని చెప్పారు. ఇందులోనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కనీసం నెలకు రూ.22,500 కోట్లు ఉంటే ప్రాథమిక అవసరాలు తీర్చుకోగలుగుతామన్నారు. కానీ రూ.12వేల కోట్ల ఆదాయం తక్కువ ఉందన్నారు. ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం, అధికారులను కార్మికుల సంఘాల ముందు కూర్చోపెడతానని.. ఏది ఆపమంటారో, ఏది ఖర్చు చేయమంటారో చెప్పండన్నారు. ఈ విషయంలో ఒక అడ్వైజరీ బోర్డు పెట్టుకుని, సూచనలు చేయాలన్నారు. అణా పైసా కూడా తాను ఇంటికి తీసుకెళ్లడంలేదని, ఒక్క పైసా కూడా అవినీతికి పాల్పడబోనని చెప్పారు. గడిచిన పదేళ్లలో ఒకటో తారీఖున జీతం పడిందా అని ప్రశ్నించారు, కానీ ప్రజాప్రభుత్వంలో మొదటి తేదీనే జీతం ఇస్తున్నామన్నారు.

# పాలమూరు ప్రాజెక్టులన్నీ మార్చికల్లా పూర్తి



నాగర్‌కర్నూల్ మే 1 ప్రజావినికిడి:
మహబూబ్‌నగర్ ఉ మ్మడి జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రా ధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని రా ష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు లో ప్రధాన భాగమైన నార్లాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పంప్ హౌస్, ప్యాకేజి 2 ఓపెన్ కెనాల్, మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లిఫ్ట్ 1, వనపర్తి జిల్లా రేవల్లి మండలం ఏదుల రిజర్వాయర్, స్టేజ్ 2, కోడేరు మండలం తీగలపల్లి గ్రామంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పంప్ హౌస్, సొరంగం, కాల్వ నిర్మాణ పనులను మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదే విధంగా నాగర్‌కర్నూల్ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇరిగేషన్ కార్యాలయాల భవన సముదాయాలను వారు పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ఇంజనీర్లు, ఏజెన్సీల ప్రతినిధులు పనుల ప్రగతిని మంత్రులకు వివరించారు. ప్రాజెక్టుల సందర్శన అనంతరం నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయ సమావేశ భవనంలో మంత్రులు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని వేగవంతంగా చేయడానికి సమస్యల పరిష్కారం, అవాంతరాలను తొలగించడానికి తాము ప్రాజెక్టులను సందర్శించినట్లు చెప్పారు.మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్షం చేసిందని, పదేళ్లుగా ఈ ప్రాజెక్టుల పనులు ముందుకు సాగలేదన్నారు. ఈ నాలుగు ప్రాజెక్టులన్నింటిని సంపూర్ణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2026 మార్చి 31 వరకు అన్ని విధాలుగా 100 శాతం పనులను పూర్తి చేయడానికి ఆ దిశగా చర్యలు- తీసుకోనున్నట్లు వెల్లడించారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివేన రిజర్వాయర్‌లో 50 టిఎంసిల నీటిని నింపడానికి ఆరు నెలల సమయం పెట్టుకుని, ఏం ఏం పనులు చేయాలో, అదే విధంగా ఉద్దండాపూర్ రిజర్వాయర్ నింపడానికి 2026 మార్చి వరకు నిర్దిష్ట గడువును నిర్దేశించుకుని ప్రణాళికబద్ధంగా పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మొదటి లిఫ్టులో నిరుపయోగంగా ఉన్న రెండు మోటర్లను రెండు మూడు నెలల్లో మరమ్మతులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.

నిపుణుల సూచనల మేరకు ఎస్ఎల్‌బిసిలో సహాయక చర్యలు

ఎస్ఎల్‌బిసి ఘటన దురదృష్టకరమని ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా ఇద్దరి మృతదేహాలను వెలికితీయడం జరిగిందని మిగతా ఆరుగురి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నిపుణుల సూచనల మేరకు సొరంగంలో కూలిన మట్టిని తొలగించే పనులను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు సొరంగంలోని మట్టి మొత్తాన్ని తొలగించడం జరిగిందని, అత్యంత ప్రమాదకరమైన ప్రాంతంలో తవ్వకాలు జరపడానికి నిపుణుల సూచనలు పాటిస్తున్నామని మంత్రి అన్నారు. మృతులు అందరి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. ఎస్ఎల్‌బిసి పనులను పూర్తి చేసి సాగునీటిని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు.

ఇరిగేషన్ భవన సముదాయం పరిశీలన

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఎదురుగా నిర్మాణంలో ఉన్న ఇరిగేషన్ భవన సముదాయాన్ని మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్మాణంలో ఉన్న భవనాలను చూపించారు. 18 ఎకరాల స్థలంలో పది ఎకరాలలో జరుగుతున్న నిర్మాణాలను మంత్రులు పరిశీలించారు. మంత్రుల వెంట ఎంపి మల్లు రవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.




## సృజనాత్మకత,సంస్కృతిని.. చాటిచెపుదాం..!

**(మొదటి పేజి తరువాయి)**నాలుగు రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న సదస్సును ప్రధాని మోదీ గురువారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. వేవ్స్ అనేది కేవలం ఒక పదం కాదని.. ఇది సంస్కృతి, సృజనాత్మకత, చలనచిత్ర సంగీతం. గేమింగ్, కథ చెప్పడం.. లాంటి కలయిక అని వివరించారు. వందేళ్లలో భారతీయ సినిమా ఉన్నత శిఖరాలకి చేరుకుందని స్పష్టం చేశారు. వేవ్స్ సమ్మిట్ 2025 (కనెక్టింగ్ క్రియేటర్స్,**హాజరైన సినీ ప్రముఖులు..** ఈ సమ్మిట్ లో బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్, రణ్ బీర్ కపూర్, దీపికా పదుకొనే. ప్రియాంక చోప్రా, రజనీ కాంత్, చిరంజీవి, మోహన్ లాల్. హేమమాలిని, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి తదితరుల హాజరయ్యారు. కాగా, 'కనెక్టింగ్ క్రియేటర్స్. కనెక్టింగ్ కంట్రీస్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నాలుగు రోజుల పాటు కొనసా గనుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఇందులో మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమల కి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు.కనెక్టింగ్ కంట్రీస్) తో 100 కి పైగా దేశాల నుంచి కళాకా రులు, సృష్టికర్తలు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలను ఒకే గొడుగు కిందకు వచ్చారని అన్నారు.. ఈ సమ్మిట్ సృజనాత్మ కత కేంద్రంగా అభివర్ణించారు

## ఏపీ పూర్తిస్థాయి డీజీపీగా హరీశ్‌కుమార్ గుప్తా!



అమరావతి హైదరాబాద్:మే 1 ప్రజావినికిడి:ప్రస్తుతం ఇన్‌చార్జి డీజీపీగా కొనసాగుతున్న హరీశ్‌కుమార్ గుప్తాను పూర్తిస్థాయిలో పోలీస్ బాస్‌గా నియమించేందుకు రంగం సిద్ధమైంది. ఢిల్లీలో బుధవారం యూపీఎస్సీ ప్రతినిధి, కేంద్ర హెూంశాఖ కార్యదర్శి, రాష్ట్ర సీఎస్ కె. విజయానంద్‌తో కూడిన ప్యానల్ డీజీపీ ఎంపిక విషయమై భేటీ అయింది. డీజీ హెూదా ఉన్న అధికారుల పేర్లతో రాష్ట్ర ప్రభుత్వం పంపిన జాబితా నుంచి అంజనీకుమార్, హరీశ్‌కుమార్ గుప్తా, మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి పేర్లను ఎంపిక చేసింది. రాష్ట్ర ప్రభుత్వం వీరిలో నుంచి ఒకరిని డీజీపీగా నియమించవచ్చు. కాగా, ఈ ఏడాది ప్రారంభంలో హరీశ్‌కుమార్ గుప్తాను ప్రభుత్వం ఇన్‌చార్జి డీజీపీగా నియమించిన విషయం తెలిసిందే. ఆయన పనితీరు సంతృప్తికరంగా ఉండడంతో ఆయననే పూర్తిస్థాయి డీజీపీగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుంది. నియామక ఉత్తర్వులు జారీ చేసిన రోజు నుంచి రిటైర్‌మెంట్ వయసుతో సంబంధం లేకుండా రెండేళ్లపాటు హరీశ్‌కుమార్ గుప్తా ఈ పదవిలో కొనసాగుతారు.

## ఇది నరేంద్రమోదీ ప్రభుత్వం.. ఎవరినీ వదిలిపెట్టదు

**అమిత్ షా హెచ్చరిక**

"పిరికితనంతో చాటుగా వచ్చి దాడి చేసి ఇది తమ గొప్ప విజయమని ఎవరైనా భావిస్తే ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వం. ఎవరినీ విడిచిపెట్టదు" అని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరించారు.ఉగ్రవాదంపై పోరాటంలో కేవలం 140 కోట్ల మంది భారతీయులే కాకుండా యావత్ ప్రపంచం భారత్‌కు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. "ప్రపంచంలోని అన్ని దేశాలు సంఘటితంగా ఈ పోరాటంలో భారత ప్రజలతో నిలబడుతున్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు తమ పోరాటం ఆగదని అమిత్ షా పునరుద్ఘాటించారు. "ఈ దుశ్చర్యలకు పాల్పడిన వారికి కచ్చితంగా తగిన శిక్ష లభిస్తుంది" అని ఆయన హెచ్చరించారు.

## కేటీఆర్ కు మరో అంతర్జాతీయ ఆహ్వానం

**ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌కు కేటీఆర్‌కు ఆహ్వానం**

**జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో సదస్సు**

**ముఖ్యవక్తగా పాల్గొనాలని నిర్వాహకుల విజ్ఞప్తి**



హైదరాబాద్:మే 1 ప్రజావినికిడి:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ వేదికపై ప్రసంగించనున్నారు. జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ వార్షిక సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొనాలని నిర్వాహకులు ఆయన్ను ప్రత్యేకంగా ఆహ్వానించారు.'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే అంశంపై ఈ సదస్సు జరగనుంది. ఈ సమావేశంలో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, ఆచార్యులతో పాటు వివిధ దేశాల నిపుణులు పాల్గొంటారు. భారతదేశ ప్రగతి ప్రస్థానం, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలు, సాంకేతికత ఆధారిత అభివృద్ధి నమూనాపై కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను పంచుకోనున్నారు. యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతిపెద్ద కార్యక్రమాల్లో ఒకటైన ఈ ఫోరమ్, భారతదేశ పురోగతిని ప్రపంచానికి చాటే వేదికగా నిలుస్తుంది. కేటీఆర్ అనుభవాలు అంతర్జాతీయ నిపుణులకు, విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని ఫోరమ్ వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠి ఆశాభావం వ్యక్తం చేశారు.

## అవి కాంగ్రెస్ ఐటీ సెల్ వికృత చేష్టలు:హరీష్ రావు



హైదరాబాద్:మే 1 ప్రజావినికిడి:
కాంగ్రెస్ ఐటీ సెల్ కు, కాంగ్రెస్ పార్టీ నేతలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఓ పత్రికా క్లిప్‌లో హరీష్ రావు బీఆర్ఎస్ నుంచి వెళ్లిపోవడం, కొత్త పార్టీ పెట్టడం, బీజేపీలో చేరడం ఏదో ఒకటి జరగడం తథ్యం అని వార్తను రాసి..దానిని కాంగ్రెస్ ఐటీ సెల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీనిని కాంగ్రెస్ నేతలు షేర్ చేసూ. హరీశ్ రావుకు ట్యాగ్ చేశారు. కాగా కాంగ్రెస్ చేస్తున్న ఈ ప్రచారంపై స్పందించిన హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై,ఆ పార్టీ ఐటీ సెల్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయర ఎక్స్ ద్వారా స్పందిస్తూ' పాలన చేతగాదు, సమాధానం చెప్పే దమ్ము లేదు, కానీ దుష్ప్రచారంలో నెంబర్ వన్ కాంగ్రెస్. తెలంగాణ కాంగ్రెస్ ఐటీ సెల్ ద్వారా చేస్తున్న ఇలాంటి వికృత చేష్టలు దివాలాకోరు, దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. ఇలాంటి చిల్లర చేష్టలు మానుకోకపోతే, చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తమని హెచ్చరిస్తున్నాం.' అని రాసుకొచ్చారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 2 మే 2025

## కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుంది సీఎం రేవంత్ రెడ్డి..

### మే డే వేడుకల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**దరవీంద్ర భారతిలో నిర్వహించిన మే డే కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యనీస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.'మే డే' సందర్భంగా కార్మికులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో కార్మికుల కోసం చేస్తున్న పనులు ముఖ్యమంత్రి వివరించారు.ప్రజా ప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తోందని పేర్కొన్నారు.సింగరేణి కార్మికులకు,దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లిస్తున్నట్లు వివరించారు.గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రవాసీ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్మికులెవరైనా ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థిక సాయంఅందిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా నర్కూడ జడ్పీహెచ్ఎస్ 1998- 99 టెన్త్ బ్యాచ్..

### పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ వేడుక.. నాటి ఉపాధ్యాయులకు ఘన సన్మానం..

### ఆత్మీయ సమ్మేళనంతో ఆనందంలో పూర్వ విద్యార్థులు..





**ప్రజావినికిడి,(శంషాబాద్):**
ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ప్రస్తుతం ఎదిగిన తీరును గురించి గుర్తు చేసుకుంటూ మండలంలోని నర్కూడ గ్రామ జడ్పీహెచ్ఎస్ 1998 -99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 25 వసంతాల వజ్రోత్సవ వేడుకలను నర్కూడ లో గురువారం నిర్వహించారు. విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం రీ యూనియన్ పేరుతో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాడు చదివిన విద్యార్థులు విద్య బోధన చేసిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.విద్యార్థి దశలో ఎదురైన సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఎదిగిన తీరును ఉపాధ్యాయుల ప్రోత్సాహాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల మాజీ హెచ్ఎం పద్మ మాట్లాడుతూ పదో తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు అంతా కలిసి ఉపాధ్యాయుల సమక్షంలో వజ్రోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు.ఉపాధ్యాయులు పుష్పలీల, ఉమామహేశ్వరి మాట్లాడుతూ ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు వెళ్లాలని తమ పిల్లలను చక్కగా చదివించి ప్రయోజకులుగా మార్చాలని సూచించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల మీద ఉన్న గౌరవంతో వారిని సన్మానించాలని కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఆపదలో ఉన్న కొంతమంది సహచర విద్యార్థులకు తమ సంపూర్ణ సహకారం అందించి ఆదుకుంటామని స్పష్టం చేశారు.విద్యా బుద్ధులు నేర్పి ప్రయోజకులుగా మార్చిన ఉపాధ్యాయులకు ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. కొంతమంది ఉపాధ్యాయుల మీద ప్రత్యేక అభిమానంతో పాదాభివందనం చేశారు. ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని తాము కూడా స్థిరపడడానికి కృషి చేశామని అన్నారు.

**ఉపాధ్యాయులకు సన్మానం..**
హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు పుష్పలీల, ఉమామహేశ్వరి, పెద్దోజి జనార్థన్, బల్లెపు కుమార్ బి. దేవేందర్ లను పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఘనంగా సన్మానించి వజ్రోత్సవ మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు టి. కుమార్ గౌడ్, పెద్ద కుమార్,చిన్న కుమార్, క్రాంతి కుమార్, ఎం ఏ మూబీన్, కె.సురేష్, శ్రీశైలం,వరప్రసాద్, ఎం.రాము,కొమ్ము శ్రీనివాస్, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి..



**ప్రజావినికిడి,(ఆర్ కె పురం):** ఆర్ కే పురం డివిజన్ యన్ టి ఆర్ నగర్ వ్యవసాయ మార్కెట్ దగ్గర మేడే కార్యక్రమాన్ని యం గోపినాయక్ అధ్యక్షతన నాడీపీన కార్యక్రమాలు ఈ సందర్భంగా సిఐటీయు సరూర్ నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య సిఐటీయు నాయకులు కట్ట శ్రీనివాస్ లు మాట్లాడుతూ,యన్ టి ఆర్ నగర్ వ్యవసాయ మార్కెట్ హమాలీలకు సిఐటీయు ఆధ్వర్యంలో హమాలీ లైషన్స్ హమాలీ యూనిఫామ్ ప్రభుత్వలతో పోరాడి సాధించుకున్నాము ఇదే కాకుండా ఇండ్లు లేని హమాలీలకు ఇండ్లు కటించి ఇవ్వాలి 50 సంవత్సరలు వున్న హమాలీలకు 10.000 రూపైలు ఫెన్షన్స్ ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు కోర్యారు హమాలీ పిల్లలకు ష్కూల్ కాలేజీ పిల్లలక ఫీజులు కట్టలేక ఇబంది పడుతున్నారు హమాలీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యండి షాలవొదీన్ పి శ్రీను యన్ రవి చంద్రయ్య జి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు ను అందుకున్న తెలంగాణా ఉద్యమ కారిణి గుండ్రాతి శారదాగౌడ్..

**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం నేను చేసిన ఉద్యమాన్ని, భాగస్వామ్యంను గుర్తించి తొలి, మలి దశ ఉద్యమకారుడు అమరుడు శ్రీకాంతాచారి యాదిలో "శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు" ను తెలంగాణా ఉద్యమకారిణి, హైకోర్టు సీనియర్ న్యాయవాది,బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు, తెలంగాణా ఫైర్ బ్రాండ్ గుండ్రాతిశారదాగౌడ్ కు తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా గుండ్రాతి శారదా గౌడ్ మాట్లాడుతూ,"నింగి - నేల మేము సైతం సంస్థ, దరువు అంజన్న,మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారికి ధన్యవాదాలు తెలియజేశారు.

"నింగి నేల మేము సైతం ఆర్గనైజేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ దరువు అంజన్న ఓయూ జెఏసి చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కార్యక్రమానికి విశేష స్పందన రావడం శ్రీకాంత్ చారి



పేరు మీద మెమోరియల్ అవార్డును ప్రకటించడం చాలా సంతోషమన్నారు. మాలాంటి ఉద్యమకారుల యొక్క ఆకాంక్షలు ఆలోచనకు అనుగుణంగా ఆట మాట పాటతో ఉద్యమకారులు పొడుస్తున్న పొద్దు మీద,,వీరుల్లారా,, శ్రీకాంతా చారికి నివాళ్లులు అర్పించడం భావోద్వేగంను గురి చేసింది.ఉద్యమ స్మృతులను యాది చేసుకొని కన్నీళ్ళ పర్యాంతం అయ్యారు గుండ్రాతి శారదాగౌడ్.తెలంగాణా కోసం ప్రాణాలు ఇవ్వడం అదీ కూడా కాల్చుకోవడం అంటే ఎంత బలంగా తెలంగాణా కోరుకున్నాడో అర్థం అవుతుంది.అట్లాంటి శ్రీకాంతాచారిని ఈ తెలంగాణా ఎప్పటికి మర్చిపోదు అని అన్నారు.ఇటు కెసిఆర్ చావు నోట్లో తలపెట్టడం మరచిపోలేమనీ మాజీ స్పీకర్ మధుసూదనాచారి గుర్తు చేసుకున్నారు.సబ్బండ వర్గాలు, ఉద్యమ పోరాటంకు మద్దతుగా నిలబడి శ్వాస ధ్యాస అయి తెలంగాణా ఉద్యమంకు ఊపిరి పోశారు.అన్నీ వర్గాల ఐకమత్యంతో తెలంగాణా సిద్ధించింది,మా న్యాయవాదులు, విద్యార్థులు, ఉద్యోగులు,కుల మతాలకు అతీతంగా పోరాడి సాధించుకున్న తెలంగాణా అన్నారు. తెలంగాణా రాష్ట్రంకు ఊపిరి పోసి ఢిల్లీ గద్దెకు సవాల్ విసిరి తెలంగాణా రాష్ట్రం ఆవిర్భావం ఎంత ముఖ్యమో ఆలోచించేలా శ్రీకాంతా చారి తన ప్రాణాలను త్యాగం చేసి అమరుడు అయ్యాడు. వీరుడా నీకు వందనం నిన్ను ఈ భూమి ఉన్నంతవరకు మర్చిపోలేమన్నారు.

## కుల గణన కోసం తెలంగాణ మోడల్ ఉపయోగపడుతుంది

### :సీఎం రేవంత్ రెడ్డి.. -ప్రెస్ మీట్ లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**ప్రజావినికిది,(హైదరాబాద్):**ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నివాసం వద్ద నిర్వహించిన ప్రెస్ మీట్ లో దేశవ్యాప్తంగా కులగణన చేస్తామనే కేంద్ర ప్రభుత్వ ప్రకటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. జనగణనతోపాటు కులగణన చేయాలని నిర్ణయించినందుకు ధన్యావాదాలు తెలిపారు.రాష్ట్రం యూనిట్ గా కులగణన చేయాలని కోరారు.తెలంగాణలో ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తి చేశామని, తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.97 శాతం కులగణన పూర్తి చేశామని,మిగిలిన 3 శాతం మందికి మరో అవకాశం కూడా ఇచ్చామని చెప్పారు.

**మాట నిలబెట్టుకున్నాం.. సీఎం -** రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం. ప్రజలు,ప్రజా ప్రతినిధులు పాల్గొని తెలంగాణలో కులగణన విజయవంతం చేశామన్నారు.బీసీ రిజర్వేషన్ 42 శాతం ఇవ్వాలని తీర్మాణం చేశాం.ఢిల్లీ జంతర్ మంతర్ లో కులగణన కోసం ధర్నా చేశాం. ప్రధాని మోదీ తీసుకున్న జనగణనలతో కులగణను చేరుస్తామనే నిర్ణయాన్ని స్వాగతిస్తామన్నారు.అయితే దీనిని ఎప్పుడు



మొదలు పెడుతున్నారు. ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పాలన్నారు.దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి దీనిపై నిర్ణయం తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,సీనియర్ నేత కేశవ రావు,బీసీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్న ప్రజలు

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
దేశవ్యాప్తంగా జనగణనలో కులగణనను చేపడతామని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రకటించడం చారిత్రాత్మకమైన నిర్ణయమని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. హైదరాబాద్ హిమాయత్ నగర్ లో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



ఈ సందర్భంగా చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ,తమను చూసి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. గతంలో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు కుల గణన చేయలేదని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు దీపక్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వెంకట స్వామి,పందిర్ల ప్రసాద్,రాఘవ రెడ్డి, శ్రవణ్ యాదవ్, నర్సింగ్ ముదిరాజ్, వినయ్,విజయ్, నరహరి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 5వ తేదీన అంబర్ పేట్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం..



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** మే 5వ తేదీన కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్గరి,కేంద్ర బొగ్గు %ఉ% గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అంబర్పేట్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం జరుగనునుంది.ఈ సందర్భంగా అంబర్పేట్ లో నివసించే ప్రజలకు 6 ప్రాపర్టీలను అక్వైర్ చేసి రోడ్డుని అందుబాటులోకి తీసుకురావాలని బిజెపి ప్రతినిధి బృందం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి విజ్ఞప్తి చేశారు.కలిసిన వారిలో దిశ కమిటీ సభ్యులు డాక్టర్ ఎన్ గౌతమ్ రావు,మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్,మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి,ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకాల దీపక్ రెడ్డి, కార్పొరేటర్లు ఉమా రమేష్ యాదవ్, అమృత,నగర బిజెపి నాయకులు ఏడెల్లి అజయ్ కుమార్, శ్యామ్ రాజ్,రవీందర్ గౌడ్,కేశపోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ పనులకి శంకుస్థాపన కోర్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..



ప్రజావినికిడి,(నాగోల్):
గురువారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని సహభావన టౌన్ షిప్ డి బ్లాక్ లోని నూతన ఓపెన్ జిమ్ పనులకి శంకుస్థాపన చేసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,
సహభావన టౌన్ షిప్ డి బ్లాక్ లో ఉన్న ప్రతి ఒక్క సమస్య ఒక్కటిగా పూర్తి అయ్యేలా చేస్తాను అని వారికి హామీ ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో డి బ్లాక్ అసోసియేషన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



### తాళ్ల శ్రీనివాస్ గౌడ్ సోదరుడు తాళ్ల నరేష్ గౌడ్ సుష్మ

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి..

ప్రజావినికిడి,(శంషాబాద్):
తాళ్ల శ్రీనివాస్ గౌడ్ సోదరుడు తాళ్ల నరేష్ గౌడ్ సుష్మ ల గురువారం రోజు రిసెప్షన్ జరిగిన సందర్భంగా చౌదర్ గూడ గ్రామానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో చౌదర్ గూడమాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్, బత్తుల రాజేష్ గౌడ్, బత్తుల శ్రీనివాస్ గౌడ్, తాళ్ల కృష్ణంరాజు గౌడ్, ఓరుగంటి మల్లేష్ గౌడ్, కుర్ర స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ కి బీజేపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు..

### బీసీ గణనకు మోదీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ బీసీ సేన ఆనందం వ్యక్తం..
### బీసీ సేన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జె సుధాకర్ ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
బీసీ సేన ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం బీసీల గణనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని హర్షిస్తూ బీసీ సేన నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.ఇది బీసీ జనాభాకు న్యాయం కలగజేసే దిశగా తీసుకున్న చారిత్రక నిర్ణయంగా వారు అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఆదరణీయ బీసీ సేన నాయకులు, కార్యకర్తలు,మీడియా మిత్రులు అలాగే ప్రజాస్వామ్యానికి నమ్మకమైన ప్రజానేతలు అందరికీ హృదయపూర్వక అభివాదాలు.నేడు మనం ఇక్కడ ఒక చారిత్రక నిర్ణయాన్ని స్వాగతించేందుకు, ఆనందాన్ని పంచుకోవడానికి కూడగొచ్చాం.బీసీ జనాభా గణనకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం, నేడు దేశంలో సామాజిక న్యాయానికి దిక్సూచి అవుతుంది. ఇది కేవలం గణన కాదు ఇది బీసీల హక్కుల పునాదిగా నిలుస్తుంది.దశాబ్దాలుగా బీసీలు వివిధ రంగాలలో వెనుకబడిన వర్గంగా ఉండిపోయారు. రాజకీయాల్లో,ప్రభుత్వంలో, ఉద్యోగాల్లో,విద్యలో అన్ని చోట్లా తగిన ప్రాతినిధ్యం లేకుండా బీసీ సామాజిక సమూహం నిలబడింది.కానీ మోదీ ప్రభుత్వం,ఈ న్యాయ పోరాటాన్ని గుర్తించి,దేశం మొత్తానికి ఒక మోడల్ గా బీసీ గణనకు ముందడుగు వేసింది.మేము బీసీ సేన తరఫున ఈ నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాం.మోదీ నాయకత్వం లో దేశంలో ఎలాంటి వర్గం అన్యాయానికి గురికాకుండా,ప్రతి వర్గానికీ సమానావకాశాలు కల్పించబడతాయని మరోసారి నిరూపితమైంది.ఇప్పుడు మన బాధ్యత పెరిగింది.ఈ గణనపై పూర్తి అవగాహన కల్పించడం, గ్రామాలనుంచి పట్టణాల వరకూ బీసీ సమాజాన్ని చైతన్యవంతం చేయడం మన బాధ్యత.మన కులగణన ఫలితాలు ప్రభుత్వానికి తగిన విధంగా చేరేలా,మన గొంతు రాష్ట్రం నుంచే కాదు దేశం మొత్తం విన్నట్లుగా చేసేలా మనం పనిచేయాలి.ఈ సందర్భంగా షాద్ నగర్ లోని బీసీ సేన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు చేస్తున్న పోరాటం వల్లే మన కర్తవ్యానికి అర్థం,మన లక్ష్యానికి దిశ లభిస్తోంది.ప్రధాన కార్యదర్శి సుధాకర్, యువత అధ్యక్షులు శివ ముదిరాజ్, నియోజకవర్గ అధ్యక్షులు కత్తి శేఖరప్ప,ప్రధాన కార్యదర్శి భూషం నరేష్,కోశాధికారి చందు,సామాజిక ఉద్యమ కారులు అంజక్క,పరుఖ్‌నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్, మహిళా అధ్యక్షులు జలజ,టౌన్ అధ్యక్షులు తంగడి పల్లి శంకర్,మహిళా అధ్యక్షులు భాగ్యలక్ష్మి, చౌదరి గూడ మండల మహిళా అధ్యక్షులు జయమ్మ,నాయకులు కురుమయ్య, నందిగామ మండల ఉపాధ్యక్షులు నర్సింహులు,టౌన్ మహిళా ఉపాధ్యక్షులు బాలమణి తదితరులు పాల్గొన్నారు.



## 70 ఏండ్లుగా కాంగ్రెస్ చేయలేని పని బీజేపీ ప్రభుత్వం చేసి చూపించింది..

### తెలంగాణలో కులగణన ఉట్టి బూటకం మాత్రమే.
### బీజేపీ షాద్‌నగర్ ఇంచార్జ్ అందే బాబన్నా..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** బీజేపీ ప్రభుత్వం కుల గణనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడాన్ని పురస్కరించుకుని బీజేపీ షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ అందే బాబన్నా ఆనందం వ్యక్తం చేశారు.ఆయన మాట్లాడుతూ,దేశాన్ని 70 ఏళ్లుగా పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీల కోసం ఏమీ చేయలేకపోయింది. బీజేపీ ఓ బీసీ నాయకుడిని ప్రధాని చేయడమే కాదు, బీసీలకు సముచిత ప్రాతినిధ్యం ఇచ్చేందుకు అంకితభావంతో పనిచేస్తోంది.అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కులగణన కార్యక్రమం కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం చేయబడిన బూటకమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. నిజమైన కుల గణన కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేపట్టిన విధానాలనే అనుసరించి జరగాలని,బీసీల హక్కులను కాపాడేందుకు ఇది ఒక కీలక అడుగు అవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన బీజేపీ కార్యకర్తలందరినీ సమాజంలో బీసీల హక్కుల కోసం పోరాడాలని,కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలకు వివరించి మద్దతు కూడగట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు ప్రశాంత్ ముదిరాజ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు కురుమయ్య,టౌన్ అధ్యక్షుడు భూషణ్ పటేల్,పరుఖ్ నగర్ మండల అధ్యక్షుడు సురేష్,నాయకులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీ పనుల కోసం గురువారం రోజు శంకుస్థాపన..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ లోని ఎన్.జి.ఓస్ కాలనీ లైబ్రరీ గ్రౌండ్ లో నూతన గ్రంధాలయం నిర్మాణం కొరకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గత భారాస ప్రభుత్వ హయాంలో దాదాపు 1కోటి 95లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.దానిలో భాగంగా అట్టి నిర్మాణ పనులు కొంతమేర ఆలస్యం కావడం జరిగింది.అట్టి స్థలంలో పలు భవనాలు ముక్కలు,ముక్కలుగా నిర్మించకుండా అన్ని భవనాలు ఒకటే స్థలంలో జీ ప్లస్ 4 భవనాలు నిర్మించలని సుధీర్ రెడ్డి ప్రతిపాదనలు చేయడం జరిగింది.దానిలో భాగంగా ఎట్టకేలకు అట్టి లైబ్రరీ భవనం నిర్మాణ డిజైన్స్ పూర్తి కావడంతో అట్టి స్థలంలో లైబ్రరీ పనుల కోసం గురువారం రోజు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్,ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,కార్పొరేటర్లు లచ్చిరెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, పలువురు సీనియర్ నాయకులు,ఉద్యమకారులు,పలు డివిజన్ల అధ్యక్షులు,మహిళలు,చుట్టుపక్కల కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు:బర్రె రాజ్ కుమార్..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):మే 1**
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బట్టె రాజ్ కుమార్ రాష్ట్ర ప్రజలందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న కార్మికుల యొక్క కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.సమాన పనికి సమాన వేతనం ను అందించాలన్నారు.



# ఈనెల 12వ తేదీ నుంచి మరో
# 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్..

### రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానానికి ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో ఈనెల 12వ తేదీ నుంచి మరో 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేయబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత నెల 10వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేశామని 30వ తేదీ నాటికి 22 కార్యాలయాల్లో సగటున 866 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. గురువారం నాడు సచివాలయంలోని తమ కార్యాలయంలో స్టాంప్స్ %ు% రిజిస్ట్రేషన్ విభాగంపై సుదీర్ఘంగా మంత్రిగారు సమీక్షించారు.
రెండవ దశలో రంగారెడ్డి జిల్లాలోని ఫరూక్ నగర్, షాద్‌నగర్,మహేశ్వరం, వనస్థలిపురం,షేర్ లింగంపల్లి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్,ఘట్‌కేసర్, నారపల్లి, మల్కాజ్‌గిరి,జనగాం, ఘన్‌పూర్,నర్సంపేట, బీబీనగర్,అదిలాబాద్ జిల్లాలోని మంచిర్యాల,పెద్దపల్లి, కల్వకుర్తి,వనపర్తి, గద్వాల్,గజ్వేల్ మెదక్ జిల్లాలో సిద్దిపేట అర్బన్



%ు% రూరల్,రంగారెడ్డి వరంగల్ హైదరాబాద్, హైదరాబాద్ సౌత్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లలో అమలు చేస్తామని తెలిపారు.
22 కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానంలో వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను అధికారులను అడిగి తెలుసుకున్నారు.స్లాట్ బుకింగ్ విధానం అమలు అవుతున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నుంచి పోస్ట్ కార్డుద్వారా అభిప్రాయాలను సేకరించగా 94 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని అధికారులు మంత్రికి ఈసందర్భంగా వివరించారు.పోస్టు కార్డులో ఉన్న ఫోన్ నెంబర్‌తో చంపాపేట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న విష్ణుగౌడ్ అనే వ్యక్తితో మంత్రిగారు స్వయంగా ఫోన్‌లో మాట్లాడి స్పందన తెలుసుకున్నారు.స్లాట్ బుకింగ్‌కు అవసరమైన ఇంటర్నెట్ స్పీడ్‌ను పెంచుకోవాలని సూచించారు.
వచ్చే నెల 3వ వారం నాటికి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత వేగవంతం చేయడానికి ఆధార్ ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని వీలైనంత త్వరితగతిన అమలులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.

**అభినందనలు కృతజ్ఞతలు**
స్లాట్‌బుకింగ్ విధానం విజయవంతం కావడంలో అధికారుల పాత్ర ప్రశంసనీయం. ఇందుకు కృషి చేసిన అధికారులందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పనిచేసి స్టాంప్స్ %ు% రిజిస్ట్రేషన్ శాఖ మంచిపేరు తీసుకురావాలని కోరారు.ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా అధికారులు ఏ పనిచేసినా ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించడమే లక్ష్యంగా ఉండాలని అభిలషించారు.
ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్,స్టాంప్స్%ు% రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్,సిసిఎల్ఎ సెక్రటరీ మకరంద్, మీసేవ డైరెక్టర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డైరీ వద్ద జండా కార్యక్రమం..
### పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(హయత్ నగర్):**
మేడే సందర్భంగా హయత్ నగర్ మదర్ డైరీ వద్ద ఏర్పాటుచేసిన జెండా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వివాహ దినోత్సవ వేడుకలు..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):మే 1**
అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం వారి సతీమణి కౌలే వెంకట లక్ష్మి ల40 వ వివాహ దినోత్సవ వేడుకలు తన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు విశ్వబ్రాహ్మణ నాయకులు బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో మెలగాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటూ అలాగే అటు ప్రజా సంక్షేమంలో గాని ఇటు సంఘ కార్యక్రమంలో గానీ చురుకుగా పనిచేస్తూ భవిష్యత్తులో వారు ఇంకా మంచి మంచి కార్యక్రమాలు చేయాలని ఆ శక్తి భగవంతుడు వారికి ఇవ్వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి ఆవంచి మురళిధర్ చారి, అధికార ప్రతినిధి పడాల సతీష్ చారి , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండోజు గంగాధర్,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ చారి,లీగల్ అడ్వైజర్ పగిడాల భాస్కర చారి,సురేష్ చారి, ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని, కార్యదర్శి బాణాల ఇందిర,అరుణ, ఝున్సీ,లక్ష్మి సంఘ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# విస్తృత స్థాయిలో ప్రజల్లోకి భూభారతి..

**భూ భారతికి అనూహ్య స్పందన..**

**నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి..**

**555 మండలాల్లో అవగాహన సదస్సులు పూర్తి..**

**భూ సమస్యలపై 11,630 దరఖాస్తుల స్వీకరణ..**

**ఈ నెల 5వ తేది నుంచి జిల్లాకు ఒక మండలం చొప్పున 28 మండలాలలో భూ భారతి..**

**20 జిల్లాల్లో 45 సదస్సుల్లో స్వయంగా పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**

హైదరాబాద్:మే 1 ప్రజావినికిడి:

తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా గత నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఏమాత్రం ఆటంకం కలగకుండా ఉండేలా పైలట్‌గా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్,ములుగు జిల్లా వెంకటాపూర్ నాలుగు మండలాల్లో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతిరోజు ఒక మండలంలో రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది.ఈ రెండు సదస్సుల్లో కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని ఆదేశించింది. ఇందుకోసం మండల స్థాయిలో తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో రెండు బృందాలను ఏర్పాటు చేసింది.

ఈ భూభారతి చట్టం రైతులకు అర్థమయ్యే విధంగా చట్టాన్ని అమలు చేసే అధికారులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించింది. భూభారతి చట్టంలో కీలక పాత్ర వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక సవాల్‌గా తీసుకొని విస్తృత స్థాయిలో జిల్లాల్లో పర్యటించి రోజుకు రెండు,మూడు అవగాహనా సదస్సులలో స్వయంగా పాల్గొన్నారు.ఏప్రిల్ 17వ తేదీనుంచి 30వ తేదీవరకు దాదాపు 20 జిల్లాల్లో సుమారు 45 సదస్సులలో పాల్గొన్నారు.

నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో ఏప్రిల్ 17 వ తేదీ నుంచి 30వ తేదీవరకు రెవెన్యూ సదస్సులను పూర్తిచేశారు.ఈ సదస్సుల్లో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే మరోవైపు ఆయా మండలాల్లో భూసమస్యలపై దరఖాస్తులను



స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేశారు.ఒక ప్రత్యేక ఫార్మాట్ లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సుకు ముందు రోజే ప్రజలకు అందించారు.లింగంపేటలో 3,702, వెంకటాపూర్‌లో 3,969,మద్దూర్‌లో 1,341, నేలకొండపల్లిలో 2,618 మొత్తం 11, 630 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా పీపీబీకి సంబంధించి 3,446, సాదాబైనామాలపై 2,796 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులన్నింటిని ఏరోజుకు ఆరోజు కంప్యూటర్ లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఈ సదస్సుల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ మినహా 605 మండలాలకు గాను 555 మండలాలలో బుధవారం నాటికి సదస్సులు పూర్తి అయ్యాయి.

వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జూన్ 2వ తేదీ నాటికి ఆ నాలుగు మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.మరోవైపు హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలాన్నిపైలట్ గా తీసుకొని 28 మండలాల్లో పూర్తిస్థాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

**మార్పుకు నాంది : మంత్రి పొంగులేటి**

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం విప్లవాత్మక మార్పుకు నాంది పలకబోతోంది. నూటికి నూరు శాతం ప్రజలే కేంద్ర బిందువుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఈ చట్టం ఉంది.ఈచట్టానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది.జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో తమ భూ సమస్యలు ఈ భూభారతి చట్టంతో పరిష్కారమవుతాయనే నమ్మకం, విశ్వాసాన్ని రైతులు వ్యక్తం చేశారు. ధరణితో వారు అనుభవించిన కష్టాలను,బాధలను వ్యక్తం చేశారు.ధరణి తో వారు ఎదుర్కొన్న సమస్యలను చెప్తుంటే వారు పడ్డ కష్టం కళ్ళముందే కనిపించింది.రైతుల భూ సమస్యలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించడానికి అధికార యంత్రాంగాన్ని సంసిద్ధం చేశాం. ఇకనుండి రైతులు ఏ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ కార్యాలయంలోనే వాళ్ళ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు పరిష్కరించే విధానం నిరంతరం కొనసాగుతుంది.ఈ పైలట్ నాలుగు మండలాలలో కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలు మినహా అన్ని సమస్యలను జూన్ 2వ తేదీ నాటికి పరిష్కరిస్తాం.ఆ నాలుగు పైలట్ మండలాల మాదిరిగానే ఈ నెల 5వ తేది నుంచి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలంలో పూర్తి స్థాయిలో భూ భారతిని అమలు చేస్తున్నాం.

చట్టం తీసుకువస్తే సరిపోదు,ఆ చట్టం పూర్తి స్థాయిలో అమలు జరిగినప్పుడే రైతులకు నిజమైన న్యాయం లభిస్తుంది. ఆ దిశగా మా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

## రామ్ దేవ్ బాబాకు ఢిల్లీ కోర్టు మందలింపు



హమ్ దార్ద్ అఫ్జా పానీయంపై వివాదాస్పద వ్యాఖ్యలను చేస్తూ కొత్త వీడియో విడుదల చేసినందుకు యోగా గురువు బాబా రామ్ దేవ్ ను ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా మందలించింది. గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, అలాంటి ప్రకటనలను చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక దశలో కోర్టు ధిక్కారణకు పాల్పడినట్లు ప్రకటించేందుకు కోర్టు సిద్ధమైంది. కోర్టు ఆదేశాలకు తలవొగ్గిన బాబా రామ్ దేవ్ 24 గంటల్లో సోషల్ మీడియాతో సహా అన్ని వేదికల్లోనూ, వివాదాస్పద ప్రకటనను తొలగించేందుకు అంగీకరించాడు.వెంటనే తొలగించే పని చేపట్టారని ఆయన తరుపు న్యాయవాది కోర్టుకు విన్నవించాడు.భవిష్యత్ లోనూఇలాంటి ప్రకటనలు చేయబోరని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ కేసు విచారణ సందర్భంగా రామ్ దేవ్ బాబా ఎవరి నియంత్రణలోనూ లేడని, తన సొంత ప్రపంచంలో విహరిస్తున్నాడని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. హమ్ దార్ద్ రూహ్ అఫ్జా పై షర్బత్ జిహాద్ అంటూ బాబా రామ్ దేవ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూపతంజలి గులాబ్ షర్బత్ ను ప్రచారం కోసం చేసిన ఈ అభ్యంతర ప్రకటనలపై రామ్ దేవ్, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ పై హమ్ దార్ద్ నేషనల్ ఫౌండేషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఏప్రిల్ 22న ఢిల్లీ హైకోర్టు రామ్ దేవ్ వ్యాఖ్యలను ఖండిస్తూ, ఇలాంటి ప్రకటనలు సమర్థించలేనివని పేర్కొన్నది. దీని తర్వాత సంబంధిత వీడియోలు, ప్రకటనలను తొలగిస్తానని రామ్ దేవ్ కోర్టుకు హామీ ఇచ్చారు. భవిష్యత్ లోనూ అలాంటి ప్రకటనలను చేయబోరని నిర్ధారిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది.

## పీవోకేలోకి చొరబడి కొట్టడమే కాదు..
## మనం అక్కడే కూర్చుండిపోవాలి

**: కేంద్రానికి ఒవైసీ కీలక సూచన**

హైదరాబాద్:మే 1 ప్రజావినికిడి:



పహల్గామ్ ఉగ్రదాడి ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో, మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై తీవ్రంగా స్పందించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి చొరబడి దాడులు చేయటం కాదని, శాశ్వతంగా అక్కడే ఉండిపోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. దాడులకు ప్రతిదాడులు చేయడం కాకుండా, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా భారత్ అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) విషయంలో ఒవైసీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను ఇస్లామాబాద్ ఖాళీ చేయిస్తోందన్న వార్తల నేపథ్యంలో ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. "పాకిస్తాన్ ఖాళీ చేస్తే, మనం వెళ్లి అక్కడ కూర్చోవాలి. అక్కడే ఉండిపోవాలి. ఈసారి చర్యలు తీసుకుంటే, ఇంట్లోకి చొరబడి అక్కడే తిష్ఠ వేయాలి. అంతటితో ముగించాలి" అని ఆయన ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ పేర్కొన్నారు. కేవలం దాడులు చేసి వెనక్కి రావడం కాదని, పీవోకేలో స్థిరంగా ఉండాలని ఒవైసీ అభిప్రాయపడ్డారు.పీవోకే భారతదేశంలో అంతర్భాగమని భారత పార్లమెంట్ తీర్మానం చేసిందని ఒవైసీ గుర్తు చేశారు. "బీజేపీ నేతలు 'ఘర్ మే ఘుస్ కే మారేంగే' (ఇంట్లోకి చొరబడి కొడతాం) అంటారు. నేను 'ఘర్ మే ఘుస్ కే బైఠ్ జావో' (ఇంట్లోకి చొరబడి కూర్చోండి) అంటున్నాను. ఈ ఉగ్రవాదానికి ఇక ముగింపు పలకాలి" అని ఆయన స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని లుంబినీ పార్క్, దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్లతో పాటు ముంబై 26/11, పుల్వామా, ఉరి, పఠాన్‌కోట్, రియాసీ దాడులను ప్రస్తావిస్తూ, ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, దీనిని ఇక ఆపాలని అన్ని ప్రతిపక్షాలు ప్రభుత్వానికి చెబుతున్నాయని అన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి గిరిజా వ్యాస్ కన్నుమూత



కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ గిరిజా వ్యాస్ గురువారం అహ్మదాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. గత నెల రోజులుగా ఆమె చికిత్స పొందుతున్నారు. రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని నివాసంలో మార్చి 31న పూజ చేస్తూ%ౌ%హారతి ఇస్తుండగా మంటలు అంటుకుని 90 గాయపడ్డారు. చికిత్స కోసం ఆమెను తర్వాత ఆసుపత్రిలో చేర్చారు. నాటి నుంచి ఆమె అహ్మదాబాద్‌లోని జైడస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉదయ్‌పూర్‌లో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాంగ్రెస్ ప్రముకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్, గోవింద్ సింగ్, గుజరాత్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ సంతాపం తెలుపడమేకాక, ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## ప్రధాని మోదీ అమరావతి సభకు భారీగా తరలిరండి

**: మంత్రి నాదెండ్ల పిలుపు**



అమరావతి మే 1 ప్రజావినికిడి:

అమరావతిలో (మే 2) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా జరగనున్న సభను విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం అయినవోలు గ్రామంలోని రామాలయం సెంటర్‌లో నిర్వహించిన 'రచ్చబండ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర రాజధాని అమరావతిలో సుమారు రూ.60 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు, చైతన్యం కలిగిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలనే దృఢ సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని ఆయన వివరించారు. రాజధాని నిర్మాణానికి చారిత్రాత్మకంగా దాదాపు 34,000 ఎకరాల భూములను కేవలం 50 రోజుల్లో రైతులు స్వచ్ఛందంగా అందించారని, వారి నమ్మకాన్ని నిలబెడతామని అన్నారు. భూములు ఇచ్చిన 29 గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. నగరాభివృద్ధికి కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు, విమానాశ్రయం వంటి మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిస్తామని తెలిపారు.గత ప్రభుత్వం పరిపాలనా అనుభవం లేక ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని మంత్రి నాదెండ్ల విమర్శించారు. ఉద్దేశపూర్వకంగానే విధ్వంసానికి పాల్పడి, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులను నిలిపివేయడం, రోడ్లను ధ్వంసం చేయడం, కేబుళ్లను తొలగించడం వంటి చర్యలకు పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు.

దేశ చరిత్రలో ఒకే రాజధానికి రెండవసారి ప్రధానమంత్రి శంకుస్థాపనకు రావడం అరుదైన ఘట్టమని, ఇది రాష్ట్ర అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. అమరావతి రైతుల త్యాగాల ఫలితంగానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఎర్రబాలెం, బేతపూడి, అయినవోలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కెనడా ఎన్నికల్లో చరిత్ర సృష్టించిన పంజాబీలు..
# ఎంపీలుగా 22 మంది ఘన విజయం

హైదరాబాద్:మే 1 ప్రజావినికిడి:



కెనడా రాజకీయ చరిత్రలో 2025 ఫెడరల్ ఎన్నికలు ఒక కీలక ఘట్టాన్ని ఆవిష్కరించాయి. ఈ ఎన్నికల్లో మున్నెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 22 మంది పంజాబీ మూలాలను కలిగిన అభ్యర్థులు విజయఢంకా మోగించి ప్రతిష్టాత్మక హౌస్ ఆఫ్ కామన్స్‌కు ఎన్నికయ్యారు. ఇది కెనడా పార్లమెంటులోని మొత్తం స్థానాల్లో 6 శాతానికి పైగా కావడం గమనార్హం. ఈ ఫలితాలు కెనడా రాజకీయాలపై పంజాబీ డయాస్పోరా పెరుగుతున్న ప్రభావాన్ని స్పష్టం చేస్తున్నాయి.పంజాబీలు అధికంగా నివసించే బ్రాంప్టన్ నగరంలో ఎన్నికల ఫలితాలు ప్రత్యేకంగా నిలిచాయి. ఇక్కడి ఐదు నియోజకవర్గాల్లో పంజాబీ పేర్లతో ఉన్న అభ్యర్థులు ప్రధాన పార్టీల నుంచి పోటీ చేశారు. లిబరల్ పార్టీకి చెందిన రూబీ సహోతా బ్రాంప్టన్ నార్త్ నుంచి కన్జర్వేటివ్ పార్టీ అభ్యర్థి అమన్‌దీప్ జడ్జ్‌పై గెలుపొందారు. అదేవిధంగా బ్రాంప్టన్ ఈస్ట్‌లో లిబరల్ పార్టీ నేత మణిందర్ సిద్ధూ, కన్జర్వేటివ్ పార్టీకి చెందిన బాబ్ దోసాంజ్‌ను ఓడించారు. అయితే, బ్రాంప్టన్ సౌత్‌లో ఫలితం భిన్నంగా వచ్చింది. ఇక్కడ కన్జర్వేటివ్ పార్టీ అభ్యర్థి సుఖ్‌దీప్ కాంగ్, సిట్టింగ్ లిబరల్ ఎంపీ సోనియా సిద్ధూపై విజయం సాధించారు.

మాజీ ఇన్నోవేషన్ మంత్రి, లిబరల్ పార్టీకి చెందిన అనితా ఆనంద్ ఓక్విల్లే ఈస్ట్ నుంచి మరోసారి గెలుపొందారు. బర్దీష్ చగ్గర్ వాటర్లూలో విజయం సాధించారు. వీరితో పాటు అంజు దిల్లాన్, సుఖ్ ధాలివాల్, రణ్‌దీప్ సరాయ్, పరం బైన్స్ వంటి లిబరల్ నేతలు కూడా గెలిచిన వారిలో ఉన్నారు. కన్జర్వేటివ్ పార్టీ తరఫున కూడా పంజాబీ మూలాలున్న అభ్యర్థులు సత్తా చాటారు. వీరిలో జస్‌రాజ్ హల్లన్, దల్విందర్ గిల్, అమన్‌ప్రీత్ గిల్, అర్పాన్ ఖన్నా, టిమ్ ఉప్పల్, పర్మ్ గిల్, సుఖ్‌మన్ గిల్, జగ్శరణ్ సింగ్ మహల్, హర్బ్ గిల్ వంటి వారు ఉన్నారు.అయితే, ఈ ఎన్నికల్లో ప్రముఖ పంజాబీ నేత, న్యూ డెమోక్రటిక్ పార్టీ (ఎన్డీపీ) అధినేత జగ్మీత్ సింగ్‌కు ఊహించని పరాజయం ఎదురైంది. ఆయన బర్నబీ సెంట్రల్ నియోజకవర్గంలో పోటీ చేసి మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ ఓటమి అనంతరం ఆయన ఎన్డీపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఈ పరిణామం కెనడా రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించింది.

మొత్తం మీద, 2025 కెనడా ఫెడరల్ ఎన్నికల్లో పంజాబీ అభ్యర్థుల అపూర్వ విజయం, ప్రపంచంలోని అత్యంత ప్రగతిశీల ప్రజాస్వామ్య దేశాలలో ఒకటైన కెనడాలో విధాన రూపకల్పనలో భారతీయ డయాస్పోరా, ముఖ్యంగా పంజాబీ సిక్కు సమాజం యొక్క పెరుగుతున్న రాజకీయ పలుకుబడికి నిదర్శనంగా నిలుస్తోంది.

## జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు..
# ఏప్రిల్‌లో రూ.2.37 లక్షల కోట్ల వసూళ్లు

హైదరాబాద్:మే 1 ప్రజావినికిడి:



దేశంలో జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డును నెలకొల్పాయి. 2025 ఏప్రిల్ నెలకు గాను రికార్డు స్థాయిలో రూ. 2.37 లక్షల కోట్లు వసూళ్లు నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఒక నెలలో ఇంత భారీ మొత్తం వసూలు కావడం ఇదే తొలిసారి.2024 ఏప్రిల్ నెలలో నమోదైన రూ. 2.10 లక్షల కోట్ల వసూళ్లే ఇప్పటివరకు అత్యధికం కాగా, తాజా గణాంకాలు ఆ రికార్డును అధిగమించాయి. గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ప్రస్తుత వసూళ్లలో 12.6 శాతం వృద్ధి నమోదైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అంతకుముందు నెల, అంటే 2025 మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ. 1.96 లక్షల కోట్లుగా ఉన్నాయి.ఏప్రిల్ నెల మొత్తం వసూళ్లలో దేశీయ లావాదేవీల ద్వారా సమకూరిన పన్ను మొత్తం రూ. 1.9 లక్షల కోట్లుగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే ఇది 10.7 శాతం అధికం. అదేవిధంగా, దిగుమతి చేసుకున్న వస్తువులపై విధించిన జీఎస్టీ ద్వారా వచ్చిన ఆదాయం రూ. 46,913 కోట్లుగా నమోదైంది. ఈ విభాగంలో వృద్ధి 20.8 శాతంగా ఉంది.

ఇక రూ. 27,341 కోట్ల రిఫండ్లను జారీ చేసిన అనంతరం, నికర జీఎస్టీ వసూళ్లు రూ. 2.09 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. నికర వసూళ్లలో వృద్ధి 9.1 శాతంగా ఉందని కేంద్రం తెలిపింది.

దేశంలో వివిధ పరోక్ష పన్నుల స్థానంలో 2017 జులై 1 నుంచి జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. తొలి నెలలో వసూళ్లు సుమారు రూ. 92 వేల కోట్లుగా నమోదయ్యాయి. ఆరంభంలో కొన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ, 2018 ఏప్రిల్‌లో తొలిసారిగా జీఎస్టీ వసూళ్లు లక్ష కోట్ల రూపాయల మార్కును దాటాయి. కోవిడ్ మహమ్మారి సమయంలో వసూళ్ల వేగం కొంత తగ్గినా, 2022 ఏప్రిల్ నుంచి తిరిగి పుంజుకున్నాయి.అప్పటి నుంచి దాదాపు ప్రతినెలా రూ. 1.50 లక్షల కోట్ల పైనే వసూళ్లు నమోదవుతున్నాయి. గత ఏడాది ఏప్రిల్ లో తొలిసారి జీఎస్టీ వసూళ్లు రూ. 2 లక్షల కోట్ల మార్కును (రూ. 2.10 లక్షల కోట్లు) దాటగా, సరిగ్గా ఏడాది తర్వాత ఈ ఏప్రిల్ లో ఆ రికార్డును అధిగమించి రూ. 2.37 లక్షల కోట్లతో సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేయడం విశేషం.



# ఇలాంటి వారిని సమాజంలోనికి అనుమతి ఇస్తారా? : జాన్వీ కపూర్

సమాజంలో జరుగుతున్న విషయాలపై అప్పటికప్పుడు నటి జాన్వీకపూర్ సామాజిక మాధ్యమాల్లో స్పందిస్తారు. తాజాగా రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంపై తన ఇన్‌స్టాగ్రామ్ లో పోస్టు చేశారు. మద్యం మత్తులో ఓ మహిళ కారు నడిపి బాలిక ప్రాణాలు తీసిన ఘటనపై జాన్వీ ఘాటుగా స్పందించారు. చట్టాలను ఎందుకు గౌరవించడంలేదని, కనీసం అవగాహనం లేకుండా ఎందుకు ప్రవర్తిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. మద్యం తాగి వాహనాలు నడపడంతో ఇతరుల ప్రాణాలు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన వీడియో చూసిన వెంటనే ఆమె దిగ్భ్రాంతికి లోనయ్యారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమాజంలో ఎవరినైనా అనుమతి ఇస్తారా? అని మండిపడ్డారు. మద్యం కారణంగా ఎంతో మంది ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని, మరెంతో మంది గాయాల పాలవుతున్నారని తెలియజేశారు.టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్‌లో జాన్వీ కపూర్ నటిస్తున్నారు. ఆమె నటించిన పరమ్ సుందరి విడుదలకు సిద్ధంగా ఉంది. పెద్ది సినిమాలో రామ్ చరణ్‌కు తోడుగా జాన్వీ కపూర్ నటిస్తున్నారు. సన్నీ సంస్కారి కీ తులసీ కుమారి అనే సినిమాలో కూడా నటిస్తున్నారు.

# ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం చూస్తున్న నివేదా

కథలో తన ప్రాధాన్యత ఉంటేనే సినిమా చేస్తోంది మలయాళ కుట్టీ నివేదా థామస్. తెలుగులో చేసినవీ తక్కువ సినిమాలే అయినా గుర్తించిపోయే రోల్స్ చేసింది. నాని జెంటిల్ మెన్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన నివేదా నిన్నుకోరి, జై లవకుశతో హ్యాట్రిక్ హిట్ అందుకుని టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయ్యింది. గ్లామర్ పాత్రలకు నో చెబుతూ కథ నచ్చితేనే ప్రాజెక్ట్ యాక్సెప్ట్ చేస్తూ యునిక్ ఐడెంటిటీ-ని సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, నాని లాంటి స్టార్లతో జోడీ కట్టింది నివేదా థామస్. కానీ శాకినీ డాకిని తర్వాత ఆచితూచి సినిమాలు చేస్తోంది. లాస్ట్ ఇయర్ 35 చిన్న కథ కాదు అంటూ ఓ సగటు మహిళ పాత్రలో మెస్మరైజ్ చేసేసిందీ బ్యూటీ. ఇద్దరు పిల్లలు తల్లిగా డీ గ్లామర్ పాత్రల్లో మెరిసింది. ఈ సినిమా వచ్చి దాదాపు 8 నెలలు కావొస్తున్నా కొత్త మూవీ ఎనౌన్స్ చేయలేదు. అయితే విజయ్ సేతుపతితో టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఓ మూవీని ఎ÷-లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ క్యారెక్టర్ కోసంఈ కేరళ కుట్టీ-ని తీసుకున్నారని వార్తలు వచ్చాయి. కానీ అదేం లేదని పూరి టీ-ం క్లారిటీ- ఇచ్చింది. సో ప్రస్తుతం నివేదా చేతిలో సినిమాలేవీ లేవనే చెప్పాలి. ఒకప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసి ఇప్పుడు ఒక్క సినిమా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇదిలా ఉం-టె- 35 సినిమా కోసం బరువు పెరిగిన నివేదా ప్రస్తుతం బరువు తగ్గే పనిలో ఉంది అందుకే సినిమాలు చేయట్లేదు అనే టాక్ కూడా వినిపిస్తోంది.



# కన్నప్ప టీమ్‌కి సారీ చెప్పిన శ్రీవిష్ణు..



కన్నప్ప టీమ్‌కి టాలీవుడ్ యువ నటుడు శ్రీవిష్ణు క్షమాపణలు చెప్పారు. ఇటీవలే విడుదలైన తన కొత్త సినిమా సింగిల్ టీజర్ లో ప్రస్తుత ట్రెండ్ ని అనుసరిస్తూ శ్రీవిష్ణు చేసిన కొన్ని సంభాషణలు వివాదాస్పదం కావడంతో టీమ్ స్పందించింది. ముఖ్యంగా కన్నప్పలోని శివయ్యా డైలాగును వాడటం, వీడియో చివర్లో మంచు కురిసిపోయిందంటూ పలికిన పదాలు విష్ణుని హర్ట్ చేసినట్టుగా ఉన్నాయని వార్తలు వచ్చాయి. దానికి శ్రీవిష్ణు వీడియో రూపంలో క్షమాపణ చెప్పారు. తమకు ఎలాంటి దురుద్దేశాలు లేవని, కానీ కన్నప్ప టీమ్ హర్ట్ అయిందని తెలిసి మీ ముందుకు వచ్చామన్నారు. ఏవైతే ఇబ్బంది కలిగించాయో ఆ సీన్లను తొలగించినట్లు చెప్పారు. అలాగే సినిమాలో కూడా వాటిని తీసేయడం జరుగుతుందని చెప్పి, ఈ వివాదానికి శ్రీవిష్ణు శుభం పలికారు. ప్రధానంగా ఈ చిత్రంలో సోషల్ మీడియా ట్రెండింగ్ టాపిక్స్, వేరే హీరోల చిత్రాల్లోని పలు సీన్స్‌ను రిఫరెన్స్‌గా తీసుకున్నట్లు ఈ సందర్భంగా హీరో వెల్లడించారు. ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే తమను క్షమించాలని కోరారు. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకుంటామన్నారు.

# ఒకే ఫ్రేమ్‌లో దిగ్గజ లెజెండ్స్



అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం %-%వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను ముంబయిలో నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం మే 1 నుంచి 4 వరకు ముంబయి అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ సినిమాల గురించి మాత్రమే కాదు. ఓటీటీలు, కామిక్స్, డిజిటల్ మీడియా, యానిమేషన్, వీఎఫ్ ఎక్స్ ఇలా సినీ పరిశ్రమకు సంబంధించిన ఎన్నో విషయాలపై చర్చించనున్నారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భారతీయ చలన చిత్ర దిగ్గజాలు పాల్గొన్నారు. ఇక ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రధాని నరేంద్ర మోదీప్రారంభించారు. మారుతున్న సాంకేతికత నుంచి యంగ్ జనరేషన్‌ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఎంతో ఉందన్నారు. ఇదిలా ఉంటే ఈ కార్యక్రమంలో ఓ అరుదైనసన్నివేశం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రజనీకాంత్, చిరంజీవి, మోహన్‌లాల్ ముంబయికి వెళ్లిన విషయం తెలిసిందే. ఉత్తరాదికి చెందిన నటీనటులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఒకనాటి డ్రీమ్ గర్ల్, రాజకీయ నేత హేమామాలిని, మిథున్ చక్రవర్తి, అక్షయ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం వేవ్స్ వేడుక జరుగుతున్న సమయంలో మోహనల్ లాల్, రజనీకాంత్, హేమామాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి ఒకే దగ్గర కలిసి ఫొటొలకు పోజులిచ్చారు. ఈ లెజెండ్స్ అరుదైన కలయికకు సంబంధించిన ఫొటోలని మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది.

# హిట్ యూనివర్స్‌లోకి కార్తీ..?



శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన 'హిట్' సినిమాల యూనివర్స్‌కి తెలుగు రాష్ట్రాల్లో మంచి క్రేజ్ ఉంది. ఈ యూనివర్స్‌లో గతంలో వచ్చిన రెండు భాగాలు సూపర్ హిట్ కాగా.. గురువారం విడుదలైన హిట్-3 కూడా మంచి సక్సెస్ టాక్‌ని సంపాదించుకుంది. తొలి భాగంలో విశ్వక్‌సేన్, రెండో భాగంలో అడవి శేష్, మూడో భాగంలో నాని హీరోలుగా నటించారు. వాల్‌పోస్టర్ సినిమా బ్యానర్‌పై నాని ఈ సినిమాలను నిర్మిస్తున్నారు.అయితే ఇప్పుడు 'హిట్-4' గురించి ఓ ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది. ఎప్పటి నుంచో హిట్ ఫ్రాంచైజీలో కార్తీ హీరోగా నటిస్తారని టాక్ వస్తోంది. ఇప్పుడు ఈ వార్తలకు ఓ విషయం మరింత బలాన్ని అందించింది. హిట్-3 సినిమా క్లైమాక్స్‌లో కార్తీ రత్నవేల్ పాండియన్ అనే పోలీస్ అధికారి పాత్రలో కనిపించారు. 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అని గురజాడ చెప్పిన కవిత్వాన్ని చెబుతూ.. తనదైన స్టైల్‌లో ఎంట్రీ ఇచ్చారు. దీంతో హిట్-4లో కార్తీనే హీరోగా రాబోతున్నారని అభిమానులు బలంగా ఫిక్స్ అయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# నితిన్ ఎల్లమ్మలో ప్రియదర్శి?

లవర్ బోయ్ నితిన్ చేసిన రాబిన్ హుడ్ సినిమా ఎన్నో అంచనాలతో వచ్చింది. వెంకీ కుడుముల మీద ఉన్న నమ్మకంతో నితిన్ ఈ మూవీ చేశాడు. ఆల్రెడీ ఈ ఇద్దరు కలిసి ఇదివరకు భీష్మ సినిమా చేసి హిట్ కొట్టారు. మరోసారి ఆ హిట్ సెంటిమెంట్ రిపీట్ అవుతుందని అనుకోగా అది కాస్త నిరాశ మిగిల్చింది. నితిన్ రాబిన్ హుడ్ రిజల్ట్ తో చాలా డిజప్పాయింట్ అయ్యాడు. ఇక నెక్స్ట్ చేయబోతున్న సినిమాల మీద పూర్తి ఫోకస్ చేస్తున్నాడు. నితిన్ నెక్స్ట్ సినిమా తమ్ముడు. వేణు శ్రీరామ్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను దిల్ రాజు నిర్మిస్తున్నారు. దిల్ రాజు కాంపౌండ్ అది కూడా వేణు శ్రీరామ్ డైరెక్షన్ అంటే మినిమం గ్యారెంటీ అన్నట్టే లెక్క. అదీగాక ఈ సినిమా సిస్టర్ సెంటిమెంట్ తో వస్తుంది. ఒకప్పటి హీరోయిన్ లయ ఆఫ్టర్ లాంగ్ టైం మళ్లీ రీ ఎంట్రీ ఇస్తుంది. సో లయ ఫ్యాన్స్ కూడా ఈ సినిమా చూసే ఛాన్స్ ఉంటుంది. తమ్ముడు సినిమాలో సెంటిమెంట్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని తెలుస్తుంది. ముఖ్యంగా పతాక సన్నివేశాలు సూపర్ అనిపించేస్తాయని అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత నితిన్ ఎల్లమ్మ సినిమా చేస్తున్నాడు. ఎల్లమ్మ సినిమాను బలగం ఫేమ్ వేణు యెల్దండి డైరెక్ట్ చేస్తున్నాడు. బలగం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న వేణు యెల్దండి ఎల్లమ్మ అంటూ మరో అద్భుతమైన కథతో వస్తున్నాడు. ఈ సినిమా కూడా సంథింగ్ స్పెషల్ గా ఉండేలా ఉందని టాక్. ఐతే ఈ సినిమాలో బలగం సెంటిమెంట్ ని కొనసాగించేలా అందులో లీడ్ రోల్ చేసిన ప్రియదర్శిని కూడా ఎల్లమ్మలో పెడుతున్నాడని టాక్. నితిన్ ఎల్లమ్మలో ప్రియదర్శి ఒక ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాడని తెలుస్తుంది. అది సినిమాను టర్న్ చేసే పాత్ర అని టాక్. ఆల్రెడీ నితిన్ కూడా ఎల్లమ్మ కథ అద్భుతంగా వచ్చిందని. అందులో తాను ఎంత గొప్పగా నటిస్తే అంత పేరు వస్తుందని చెప్పుకొచ్చాడు. వేణు కూడా ఎల్లమ్మ సినిమాను అంచనాలను మించి తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్నాడు. ఎల్లమ్మ టైటిల్ రోల్ లో మహానటి కీర్తి సురేష్ ని సెలెక్ట్ చేసినట్టు తెలుస్తుంది. ఎల్లమ్మ సినిమాతో మరోసారి వేణు తన డైరెక్షన్ మ్యాజిక్ చేయాలని చూస్తున్నాడు. మే చివర్లో సెట్స్ మీదకు వెళ్తున్న ఈ సినిమా నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ఉంటుందని తెలుస్తుంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613